# న్యాయవాదులపై అవాస్తవాలను ప్రచారంచేస్తే సహించబోము

**-జిల్లాకోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి..**
**-అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు..**
**-మాజీ అధ్యక్షుడి ఆరోపణల్లో నిజంలేదు..**
**-కులరాజకీయాలకు పాల్పడితే శాశ్వత బహిష్కారం..**




**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 05 అక్షరం న్యూస్**

జిల్లాకేంద్రంలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వివాదం రోజుకో కొత్తమలుపు తిరుగుతోంది. ఆరోపణలు ప్రత్యారోపణలతో న్యాయవాదులు రాజకీయాన్ని తలపిస్తున్నారు. రెండువర్గాలుగా విడిపోయిన న్యాయవాదులు కోర్టు నిర్మాణంపై ఎవరి వాదనలను వారు వినిపిస్తున్నారు. శుక్రవారం తాజాగా నూతన అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలో న్యాయవాదులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, మాజీ అధ్యక్షుడుని తొలగించలేదని కేవలం తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని వివరించారు. నిబందనలకు విరుద్దంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, లకిడి భాస్కరుని అధ్యక్ష పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, ఆది నుంచి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నమని స్పష్టం చేశారు. అసోసియేషనుతో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి అట్టి తీర్మాణాన్ని జిల్లా కలెక్టరుతో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు ఇలాంటి నీచరాజకీయాలకు పాల్పడుతూ కులంకార్డును వాడుతున్నాడని మండిపడ్డారు. తమది న్యాయవాదకులమని అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు.

లిజిల్లాకేంద్రంలోనే కోర్టు ఉండాలి..లి

జిల్లా కేంద్రంలో యే చోటైనా సరే కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని తమ స్వార్థంకోసం రాఘవాపూరులో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శ్రత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.2

# గాయత్రి విద్యార్థులకు బాల వైజ్ఞానిక్ ఇన్స్పైర్ అవార్డ్స్

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 05 అక్షరం న్యూస్**




ఎన్టిపిసి జ్యోతి నగర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన్ 2025 మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు వాటర్ కన్సర్వేషన్ మరియు మేనేజ్మెంట్ విభాగంలో జూనియర్ స్థాయిలో ఎన్. సాద్వి జెసి ఆరవ తరగతి ప్రథమ స్థానం, సీనియర్ స్థాయిలో కే శృతి ప్రియ 9వ తరగతి ద్వితీయ స్థానం సాధించి కామారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యతోపాటు వైజ్ఞానిక రంగంలో కూడా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ప్రపంచాన్ని, టెక్నాలజీని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేసే విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు, అవార్డ్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్ , గైడ్ టీచర్ సదానందం మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు

# మర్రి తండాలో ఇంటింటి ప్రచారం.



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 5/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలోని మర్రి తండా గ్రామ పంచాయితీ పరిధిలో మర్రి తండా,గోప్య తండా, చెరువు ముందు తండాల లో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గత 12 సంవత్సరాలుగా పార్టీకి చేసిన వ్యక్తి వాంకుడు తేజు సర్పంచ్ అభ్యర్థి తమ బృందాలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను స్వయంగా కలిసి స్థానిక సమస్యలు, పరిష్కారాలకు తాము కృషి చేస్తామని అభ్యర్థి హామీ ఇచ్చారు. మూడు తండాల లో అభివృద్ధి, తాగునీటి సమస్యలు, రహదారుల బాగోతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు.

ప్రచారంలో కార్యకర్తలు, స్థానిక పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల స్పందన తమకు ఉత్సాహాన్నిచ్చిందని అభ్యర్థి అన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-05 అక్షరం న్యూస్



నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సూచించారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే మా ధ్యేయం, గ్రామ అభివృద్ధి మా లక్ష్యం,గ్రామ ప్రజలే నా దేవుళ్ళు.

**అధికార పార్టీకి ఓటేద్దాం, గ్రామ అభివృద్ధి కి బాటలు వేద్దాం.**



**మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 5/అక్షరం న్యూస్ :-**

కాట్రపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ,గ్రామంలోని గడపగడప తిరుగుతూ ఆడబిడ్డలను గ్రామ ప్రజలను ఓటు అడుగుతూ కాట్రపల్లి గ్రామ ప్రజల కోసం నా వంతు బాధ్యతగా పార్టీలకు అతీతంగా అధికార పార్టీ ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే,ఎంపీ,ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి సలహాదారులు,వేం నరేందర్ రెడ్డి సహకారంతో కాట్రపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ, సాధ్యమైనంతవరకు అందరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానంటూ కాట్రపల్లి గ్రామ ప్రజల కోసం నీతి న్యాయం ధర్మం కోసం, కట్టుబడి ఉంటూ న్యాయ పరిపాలన అందిస్తూ ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు డబ్బుకు ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజాసేవకుడిగా మీ అందరితో కలిసి గ్రామ అభివృద్ధికి ముందుంటానని హామీ ఇస్తూ

ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు వారి సొంత ఇంటి కలలు నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లను, పార్టీలకు అతీతంగా మంజూరు,చేయిస్తూ ప్రభుత్వము అమలు చేస్తున్న ప్రతి నిరుపేద వాడికి సన్నబియ్యం కార్యక్రమం తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి నా వంతు బాధ్యతగా, ప్రజాసేవ చేస్తూ ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇస్తూ సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి, ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచి అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించవలసిందిగా మనవి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పెద్దలు మహిళలు యువకులు, విద్యావంతులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు.

# విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి

**. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-05 అక్షరం న్యూస్**

విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు (%వీజుూ%) లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు (%వీఅఎశ్రీఅఅవ-ాంంవంంఎవత్%) యొక్క ఆన్లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలోఉపాధ్యాయుల బోధనా తీరు,పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు,విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం,తరగతి గదిలో గమనించిన లోపాలు ఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు.తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందర్భంలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు.హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**మార్తినేని పాపారావు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు.**

మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 5/అక్షరం న్యూస్:-



కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం తాడబోయిన శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం ,ఇనుగుర్తి మండలాల్లోని సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న సభ్యులను గెలిపించుకోవాలన్నారు. ఎందుకంటే గ్రామ అభివృద్ధిలో ప్రశ్నించే తత్వం ఉన్న కమ్యూనిస్టు నాయకులు ఉండాలన్నారు. కాబట్టి కార్మికులు, ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, పార్టీ నాయకులు రాబోయే రోజులలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడే ఎర్రజెండా సిపిఎం పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,మండల కమిటీ సభ్యులు మొడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజు ,కావటి నరసయ్య, అల్లుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, సోమవారపు ఎల్లయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు ముద్రకోల శ్రీను,ఎస్కే అమీర్,మరియు శెట్టే బోయిన యాకయ్య, తులసి మొగ్గ శేఖర్,తోట యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమం

**.జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**
**81మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు**
**మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 16 ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-05 అక్షరం న్యూస్బీ



టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని లిజిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్లి తెలిపారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

ఈ సందర్భంగా లిజిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,లినిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు.వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలోమంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు.ఎద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు.వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కువినియోగించుకోవాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**డిసెంబర్ 6న మధ్యాహ్నం సంబంధీత మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగం పోస్టల్ బ్యాలెట్ పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 05 అక్షరం న్యూస్**

పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత పోలింగ్ సిబ్బందికి కేటాయించిన మండలంలో శిక్షణ పూర్తి అయ్యాక డిసెంబర్ 6 న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ స్వస్థల మండలం (ఓటు హక్కు నమోదైన) ఎంపీడీవో కార్యాలయం కు హాజరై పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు సిబ్బంది తీసుకొని రావాలని, మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉన్నతాధికారులు అందించిన సూచనలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలదే కీలక పాత్ర

## దేశం కోసం, భారత భూమి కోసం ప్రాణ త్యాగం చేసిన ఉలేమాలు
## దేశం కోసం శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు వెలకట్టలేనివి : ముఫ్తీ యాకూబ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 05/ అక్షరం న్యూస్: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలదే కీలక పాత్ర అని జామియా మస్జిద్ ఇమామ్ మౌలానా ముఫ్తీ యాకూబ్ పేర్కొన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ పరిధిలోనీ జామియా మస్జిద్ లో పవిత్ర శుక్రవారం సందర్భంగా జరిగిన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ముస్లింల పాత్ర ఎంతో ముఖ్యమైనదనీ , భారత స్వాతంత్ర్య సమరంలో హిందూ, ముస్లింల ఐక్యతే ప్రధాన శక్తి గా మారి బ్రిటిష్ పాలనను కూకటి వేళ్ళతో పెకలించాయని,

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింలు రాజకీయంగా, సామాజికంగా, విప్లవ ,సాహిత్య, పత్రికా రంగంలో అనేక విధాలుగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారనీ, 1857 తిరుగుబాటులో ముస్లిం సైనికులు, పండితులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారనీ , ఇందులో గొప్ప ఉలేమాలైన మౌలానా హిఫ్జుల్ రెహ్మాన్, షేక్. మేహేముద్ హాసన్, షేక్. హుస్సేన్ అహ్మద్ మదని లాంటి ఇంకా ఎంతో మంది ఉలేమాలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసారని, ముఖ్యంగా బ్రిటిష్ పాలనకు తలొగ్గని టిప్పుసుల్తాన్ లాంటి గొప్ప వ్యక్తి, అలాగే సిరాజుద్దౌలా, బహదూర్ షా జఫర్ , షౌకత్ అలీ మహమ్మద్ అలీ బ్రదర్స్ , ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ (బుడా ఖాన్) అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్య పోరాటం సాగించిన గొప్ప నాయకులని .స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి గాంధీజీతో కలిసి ఎంతో మంది ఉలేమాలు ఆందోళన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని , జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, అద్భుతమైన వక్త, స్వతంత్ర ఆలోచనకర్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా వ్యవస్థను పటిష్టం చేశారని. శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ దేశం కోసం ఎన్నో రకాల ఆవిష్కరణలు చేసి ప్రపంచంలో దేశ ఖ్యాతిని చాటారనీ , దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకులు నేటి తరానికీ ఆదర్శమని,

ఇస్లాంలో ఒక్క ప్రాణానికి కూడా అన్యాయం చేయడం, ముఖ్యంగా అకారణంగా చంపడం, అత్యంత పెద్ద పాపంగా చెప్పబడిందనీ, జీవం అల్లాహ్ ఇచ్చిన అమానత్ (అప్పగింపు), దానిని అన్యాయంగా తీసుకోవడానికి మనిషికి హక్కు లేదనీ , "భూమిపై ఉన్నవారిపై కరుణ చూపండి, ఆకాశంలో ఉన్న వాడు మీపై కరుణ చూపుతాడు" అంతిమ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త (స.అ.సం) బోధనలకు అనుగుణంగా జీవితం గడపాలని, మన చుట్టూ ఉన్న వారి పట్ల ప్రేమతో మెలగాలని, అన్నార్తుల పట్ల దయా గుణాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

# వరి కొయకాలు కాల్చొద్దు

### భూమి నిస్సారమవుతుంది
### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ హెచ్చరిక

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 5 అక్షరం న్యూస్బీ

జిల్లా రైతు సోదరులు వరి పంట కోత అనంతరం వరి కొయకాలు మరియు ఇతర పంట వ్యర్థాలను కాల్చివేయడం ఆపాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ సూచించారు. భూమి ఆరోగ్యం క్షీణించి, భవిష్యత్తులో పంటలు పండకపోవడానికి ఇదే ప్రధాన కారణమని ఆయన హెచ్చరించారు.

రైతులు కొయకాలు కాల్చడం వల్ల నేలలో కోట్లాది సూక్ష్మజీవులు, జీవరాశులు చనిపోతాయని, ఇవే పంటలకు అవసరమైన పోషకాలను అందించే ముఖ్య వ్యవస్థ అని తెలిపారు. "సూక్ష్మజీవులు లేకపోతే మనం ఎన్ని బస్తాలు ఎరువులు వేసినా మొక్క తీసుకోలేదు. వరి కొయకాలు కాల్చడం రైతు తనే తన వ్యవసాయాన్ని పాడు చేసుకోవడం వంటిదే" అని ఆయన పేర్కొన్నారు.

సేంద్రీయ పదార్థాల ప్రాధాన్యం

కొయకాలు, పంట వ్యర్థాలు నేలకు విలువైన సేంద్రియ పదార్థాలని, ఇవి సూక్ష్మజీవులకు మంచి ఆహారమని శ్రీనివాస్ గారు గుర్తుచేశారు. భూమిలో సేంద్రియ కర్బనం పెంచాలంటే ఇవి తప్పనిసరిగా నేలలో కలవాలని, ఒకప్పుడు వాడిన పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వంటి పద్ధతులను రైతులు మరవకూడదని సూచించారు.

రైతులు చేయాల్సినవి:

వరి కొయకాలు ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదని స్పష్టంగా చెబుతూ, రైతులు ఈ విధానాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు

కొయకాలు కాల్చకుండా సూపర్ పాస్ఫేట్ చల్లి నీరు పెట్టి దున్నాలి
అలా చేసినప్పుడు కొయకాలు సహజ సిద్ధంగా నేలలో కలుస్తాయి



భూమికి అదనంగా సేంద్రియ పదార్థం అందుతుంది
దీంతో కలిగే ప్రయోజనాలు:

యూరియా వాడకం సగానికి తగ్గుతుంది
భాస్వరం (ఫాస్పరస్) వాడకం పూర్తిగా తగ్గుతుంది
నేలలో కర్బన శాతం పెరిగి, సూక్ష్మ పోషకాలు మొక్కలకు సులభంగా అందుతాయి
పంటల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, చీడపీడలు తట్టుకుంటాయి
తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధ్యమవుతుంది

"మనమే మన భూమిని పాడు చేసుకోకూడదు. వరి కొయకాలు కాల్చడం రైతు భవిష్యత్తును కాల్చినట్టే" అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

రైతులు సూచనలు పాటించి, భూమి సారాన్ని కాపాడుకోవాలని శాఖ తరపున సూచించారు.

# జమ్మికుంటలో మొట్టమొదటి రికార్డింగ్ స్టూడియో ప్రారంభం

### ప్రారంభించిన ప్రముఖ గాయని వోలాల వాణి



కరీంనగర్/జమ్మికుంట/ డిసెంబర్ 05 /అక్షర న్యూస్:

జమ్మికుంట పట్టణ కేంద్రంలో శ్రావణ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభోత్సవం ప్రముఖ గాయని వాణి ప్రారంభించారు . ఈ సందర్భంగా వాణి, ప్రొప్రైటర్ పుల్లా శ్రీలత, మీడియాతో మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ, పరిసరాల ప్రాంత ప్రజల సౌకర్యార్థం అట్టహాసంగా, అత్యంత నూతన పరికరాలతో నేడు జమ్మికుంట బస్టాండ్ ఆవరణలో శ్రావణ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఇకపై రికార్డింగ్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, అత్యంత మెరుగైన పరికరాలతో రికార్డింగ్ స్టూడియో ను అందుబాటులోకి తీసుకోవచ్చామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ అభ్యర్థుల పేర్లపై పాటలు రికార్డ్ చేసి ఇవ్వబడును అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓల్లాల వాణి తోపాటు ప్రముఖ గాయకులు దండేపల్లి రాజు,, యాంకర్ మిట్ట సోనీ, రాధా, సతీష్, శ్రీధర్, అర్చన సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు స్వేటర్స్ పంపిణి



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 05 అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ అధికారిక పర్యటన సందర్భంగా పెద్దపల్లి మునిసిపల్ మహిళా పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బొడకుంట రాంకిషన్ ఆర్థిక సహకారంతో 10,000 రూపాయల విలువ గల స్వేటర్స్. అందించడం జరిగింది క్లబ్ అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్ మాట్లాడుతూ కార్మికులు చలిలో పట్టణ పరిశుభ్రత కొరకు నిరంతరం శ్రమించే కార్మికులకు చిరు కానుకగా ఇట్టి స్వేటర్స్ ని అందించడం జరిగింది అని తెలిపారు అలాగే జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ మాట్లాడుతూ జిల్లాలోనే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా నిలిచిందని ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ల పాత్ర తరువాత పరిశుద్ధ కార్మికులు ఉంటారు, కావున వీరికి స్వేటర్స్ ను అందిచడం చాలా గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రామ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.రేకులపల్లి విజయ మేడం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. టీ. వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

## చైతన్య నగర్ కాలనీ పక్కన ఇండస్ట్రీ ఉడికేత మిల్లులు,రైస్ మిల్లులు, పత్తి మిల్లులు కొత్తగా నిర్మాణం చేస్తున్నందుకు ప్రజలకు హానికరంగా ఉంది.



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 5/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో చైతన్య నగర్ కాలనీకి ప్రక్కన జన నివాసాలు ఉన్నచోట ఇండస్ట్రీస్ ఉడుకేత మిల్లులు రైస్ మిల్లులు పత్తి మిల్లులు కొత్తగా నిర్మాణం చేస్తూ ప్రజలకు చిన్న పిల్లలకు హానికరమైన కంటికి కనబడని కాటన్ ముక్కులోకి నోట్లోకి వెళ్లి హాని కలిగిస్తుంది అదేవిధంగా ఉడుకేత మిల్లుల ద్వారా నల్లటి దుమ్ము త్రాగే నీళ్లలో ఇంటి ముందున్న వాడుకునే నీళ్లలో రాత్రిపూట ఆరు బయట నిద్రిస్తే తెల్లవారేసరికి మనిషి మీద మొత్తం నల్లటి దుమ్ము దూళి వడ్ల పొట్టు.ఉనుకా ప్రజలకు హాని కలిగిస్తుంది అదేవిధంగా ఇండస్ట్రీకి వెళ్ళవలసిన భారీ లారీలు ట్రాక్టర్లు జెసిబి లు ఇండస్ట్రీకి కావలసిన పెద్ద వెహికల్స్ మొత్తం కాలినికి.వెళ్ళే.దారి.నుండి. దురుసుగా స్పీడ్ గా వెళుతూ కాలనీవాసులు రోడ్డుమీదికి వద్దాము అంటే ప్రాణాలు చేతిలో పెట్టుకుని బయటకు రావాల్సి వస్తుంది కాబట్టి సంబంధిత శాఖ వారు ఇండస్ట్రియల్ ఆఫీసర్లు అందరూ వీటిపైన చర్యలు తీసుకుని కాలనీవాసులకు న్యాయం చేయాలని వారు తెలిపారు అప్పటికి చర్యలు తీసుకొని పక్షంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వంతో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు మరియు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల్ నాయకులు కొమ్ము సునీల్, ఎమ్మార్పీ నాయకులు కొమ్ము నిఖిల్,వల్లందాస్ మురళి, పెండల అశోక్,కొమ్ము రమాకాంత్,కొమ్ము భరత్, పెండేలా బన్నీ సోమారపు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమానికి ప్రాణాలు వదిలిన ఈశ్వర చారి కి ఘనంగా కొవ్వొత్తులతోనే నివాళులు

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 05
(అక్షరం న్యూస్)

జై బీసీ అంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని వీర మరణం పొందిన ఈశ్వర చారి నీకు జోహార్లు మీ త్యాగం వృధా కాదు అని అన్నారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ కందుల సదాశివ్ ఆధ్వర్యంలో కనగర్తి గ్రామంలో

ఈశ్వర చారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమంలో మన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చొప్పరి సంధ్యారాణి కుమార్ వీర్ల రవీందర్ , ఉడిగే సదయ్య, కోట సత్యనారాయణరెడ్డి, కసిరెడ్డి మహేందర్ రెడ్డి. కోట వినీత, ఆది బాపూరావు, కడారి శ్రీనివాస్, యాదగిరి కిష్టయ్య, ఎండి రఫీ, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తధ్యం
### ఆలే శ్యామ్ కుమార్

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ అక్షరం ప్రతినిధి భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు బైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్బిఐ రిటైర్డ్ ఏజీఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి.
## అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు.

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష్య పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ సుగుణారావు కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 05/ అక్షరం న్యూస్: ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు

అంతర్జాతీయ వాలంటీర్స్ డే వేడుకలుఅంతర్జాతీయ వాలంటీర్స్ డేని పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎ.వి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ జి. సుగుణారావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఏటిఇసి, ఎఎఎఒ, ఐక్య తల్లిదండ్రుల సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. సన్మానించిన వారిలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాని, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా , ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సుగుణారావు చేస్తున్న వైద్యసేవలను నిర్వాహకులు కొనియాడారు.

# ఓటమి ఎరుగని వ్యక్తి. మళ్లీ 4వసారీ సర్పంచ్ గా నామినేషన్





ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 05(అక్షరం న్యూస్)

సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎరగని వ్యక్తిగా ఓదెల గ్రామ ప్రజలు నమ్ముకున్న వ్యక్తి ఆకుల మహేందర్ గత 15 సంవత్సరాలుగా సర్పంచ్ గా ఆయనే గెలుసుకుంటూ ఎన్ని అవంతరాలు ఎదురైన అన్నిటిని అధిగమించి తన స్టైల్లో గ్రామ పరిపాలన సాగిస్తూ ప్రతి ఒక్కరి మందలను పొందిన వ్యక్తిగా రికార్డు సృష్టించాడు అదే ఊపుతో మళ్లీ 4వ సారీ భారీ ఎత్తున ర్యాలీతో వచ్చి శుక్రవారం నామినేషన్ సమర్పించారు ఆయన నామినేషన్ వేయడం చూసేందుకు గ్రామంలో అనేక మంది ఆయన వెంట నడిచారు మహేందర్ అంటే ప్రాణం. ఆయనకు పెట్టుబడి అవసరం లేదు ఎలాంటి. నజరాన ఓటర్ల ఈయవలసిన పనిలేదు ఆయనే మాటే పంచామృతం ఆయన నాడకే గెలుపు ఆయన నవ్వే ఓదెల ప్రజల గుండె శ్వాస మళ్లీ అతనే గెలవాలని గ్రామానికి సేవ చేయాలని అనేకమంది ఆయన వెంట నడిచి ముందుండి మళ్లీ నామినేషన్ వేయించారు ఈ సందర్భంగా



ఆకుల మహేందర్ మాట్లాడుతూ ఓదెల ప్రజల అభిమానం వెలకట్టలేనిదని నేనంటే ప్రతి ఒక్కరికి ఎంతో గౌరవం ఎంతో ప్రేమని వారి ప్రేమను ఎప్పటికీ మరువలేనివని ఓదెల గ్రామం నాకు ఒక పెద్ద కుటుంబం లాంటిదని అలాంటి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు కలిగి ఓదెల ప్రజల ప్రేమ అభిమానాలు నాపై ఉండడం నాకెంతో గర్వకారణం అని నాకు ఈ జన్మకు ఇలాంటి ప్రజలకు సేవ చేయడం ఎంతో అదృష్టమని అన్నాడు మళ్లీ అకండ మెజార్టీతో గెలిపిస్తారని ఆశించారు మహేందర్ వెంట మాజీ వార్డ్ మెంబర్లు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

### రామగుండం మున్సిపల్ ఏరియాలో

# ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని భారీ ట్రాక్టర్ల ర్యాలీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ మేడీపల్లి గోదావరి నది ప్రాంతంలో ఉచిత ఇసుక పాలసీ ని పునరుద్దరించండని ఎన్టీపీసీ,రామగుండం,కుందనపల్లి ,గోదావరిఖనికి చెందిన 350 ట్రాక్టర్లతో బి పవర్ హౌస్ గడ్డ నుంచి చౌరస్త మీదుగా శుక్రవారం బారీ ర్యాలీ నిర్వహించారు. .ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ... ట్రాక్టర్ పై ఆధారపడి జీవన సాగే వేల మంది లేబర్ల కోసం స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ ఫ్రీ ఇసుక పాలసీ ని అమలు చేయాలని కోరారు.పార్టీలకు అతీతంగా ర్యాలీ చేస్తున్నామని తెలిపారు.ప్రతిపక్ష నాయకులు ట్రాక్టర్ లేబర్ల పోట్ట మీద కొట్టదన్నారు.ఫ్రీ ఇసుక పాలసీ వలన ఇండ్లు కట్టుకునేవారికి తక్కువ ధరలో ఇసుక దోరుకుతుందని అన్నారు.ప్రతి పక్ష నాయకులు అభివృద్ధి లో తేడా వస్తే ప్రశ్నించడి కాని వేల మంది లేబర్ల కు ఉపాధి దొరకే వారి కోసం అలోచించి మాట్లాడాండని విజ్ఞప్తి చే శాం ు. కాం గ్ర స్ వుం లో ఎన్టీపీసీ,రామగుండం,కుందనపల్లి,గోదావరి ఖని ట్రాక్టర్ యజమానులు గొడుగు శ్రీనివాస్, మంథన శివ కుమార్ ,దేవందర్ రెడ్డి,మేకల పోషం,దారంగుల కుమార్,సంపతి చౌదరి,తది తరులు ఉన్నారు.



# కొత్తగూడెం రోడ్లపై ప్రయాణం ఒళ్ళు హూనం...బండ్లు గుల్ల

పట్టణ రహదారుల్లో ప్రయాణం నరకప్రాయం , గుంతలమయంగా మారిన పట్టణ రోడ్లు, వీధులు

వర్షాకాలం ప్రభావం తగ్గినా మరమ్మతులు చేయలేని స్థితిలో అధికార యంత్రాంగం

ప్రభుత్వానికి పన్నులు కడుతున్నాం, కానీ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదు : ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 30/ అక్షరం న్యూస్: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఎక్కడ చూసినా గుంతలు, పగుళ్లతో నిండిపోయిన రోడ్లు వాహనదారులకు, పాదచారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వర్షాకాలం ప్రభావం తగ్గిన రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి కానీ అధికారుల నిర్లక్ష్యం వెరసి కొత్తగూడెం పట్టణ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. కొత్తగూడెం పట్టణ ప్రధాన రహదారి, అలాగే అంతర్గత బస్తి రోడ్లపై ప్రయాణిస్తే ఒళ్ళు హూనం, బండ్లు గుల్ల అవుతున్నాయనీ స్థానిక ప్రజలు వాపోతున్నారు. లక్షలు పెట్టీ వాహనాలు కొనుగోలు చేసి, ఆ వాహనాలకు రోడ్ ట్యాక్స్ కట్టినా కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు , సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని , వీరి నిర్లక్ష్యం వల్ల ఇదివరకే ఉన్న వెన్నునొప్పి, నడుమునొప్పి వంటి ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని, లక్షలు పెట్టీ కొన్న వాహనాలు గుంతల్లో పడడం వల్ల వచ్చే రిపేర్లతో అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజా ఫిర్యాదులపై ప్రజాప్రతినిధి, అధికారుల స్పందన కరువు



గతంలో కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ఉన్న పగుళ్లు మరింత పెరిగి, భారీ గుంతలుగా ఏర్పడ్డాయి. ముఖ్యంగా కూడళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాలు, బస్ స్టాప్‌ల వద్ద, కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి కింద పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధాన రహదారులు సైతం పెద్ద పెద్ద గుంతలమయంగా ,

ప్రమాదాలకు నిలయంగా మారాయి.

గుంతల కారణంగా ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి తీవ్రంగా గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో, వర్షం పడుతున్న సమయంలో, అలాగే చీకట్లో ఉన్న ప్రాంతాల్లో గుంతల లోతు తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. "ప్రభుత్వానికి పన్నులు కడుతున్నాం, కానీ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదు," అని స్థానికులు మండిపడుతున్నారు. ఎన్నోసార్లు స్థానిక మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నాసిరకం పనులు, నిర్వహణ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బస్తి రోడ్లు అధ్వాన్నంగా మారాయి. మిషన్ భగీరథ పథకం కింద పైప్ లైన్ వేసే క్రమంలో రోడ్లపై కాలువలు తవ్వి పైప్ లైన్ వేసిన అనంతరం వాటిని అలాగే వదిలేయడంతో బస్తీల్లో సైతం ఇటు పాదచారులు అటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధి, సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలనీ ,

నాణ్యమైన మెటీరియల్‌తో రోడ్లు నిర్మించాలనీ, సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, నీరు నిల్వ ఉండకుండా చూడాలనీ , స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో సెయింట్ క్లేర్ విద్యార్థుల సత్తా



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నిర్వహించినజిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26ఇన్‌స్పైర్ అవార్డ్స్ లో సెయింట్ క్లేర్ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపర్చారుఈ పోటీలలో పాల్గొన్న ఈ. శివమణి,జి.ఎలెన్ గ్లోరి,ఎస్.కార్తికేయ లు తమ తమ విభాగాలలో ప్రథమ స్థానాలు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. విద్యార్థుల సృజనాత్మకత,శాస్త్రీయ దృష్టి అందరిని ఆకట్టుకుందిఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులులఫాదర్ ఏ.డొమినిక్ హర్షం వ్యక్తం చేస్తూ శ్రమించి విజయం సాధించిన విద్యార్థులను గారు కార్యక్రమం విజయవంతానికి కృషి చేసినసంబంధిత విద్యాసంస్థలను,మార్గదర్శనం చేసిన సైన్స్ టీచర్ ను అభినందించి విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలోకూడా ప్రతిభ కనపర్చి విజయం సాధించాలని కోరారు.

## భవిత సెంటర్లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మండలంలోని భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జింక మల్లేశం,సబ్ రిజిస్టర్ తిరుపతి పాల్గొన్నారు.సబ్ రిజిస్టర్ మాట్లాడుతు అంగవైకల్యాన్ని లోపంగా ఎప్పుడు చూడకూడదని వారిని ప్రోత్సహిస్తే అద్భుతమైన విజయాలు సాధిస్తారన్నారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ చాలామంది తమ పైకల్యాన్ని జయించి కలెక్టర్లుగా, సైంటిస్టులుగా, క్రీడాకారులుగా, యాక్టర్లుగా ఎదిగారని, భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వహకులు ఎల్ శ్రీనివాస్, సి ఆర్ పి లు, సి సి ఓ, మెసెంజర్ పాల్గొన్నారు.

## పురగరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నిక...!



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పురగిరి క్షత్రియ సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం గోదావరిఖని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ల జరిగింది. ఈ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షులుగా పోతరాజు అంజయ్య,ఉపాధ్యక్షులుగామీస రఘురామ్,బొల్ల చంద్రశేఖర్, మరియుప్రధాన కార్యదర్శి గా మార్తా రాజేశం,కోశాధికారిగా కందుల సత్యనారాయణ,జాయింట్ సెక్రెటరీలు గా గొపతి కనకరాజు,ఎంబడి కొమురయ్య ఎన్నికయ్యారు. పేరుక సంఘం అభివృద్ధికి, సభ్యుల ఐక్యతకూ, సమాజ సేవకూ కట్టుబడి పనిచేసే విధంగా ఈ కొత్త కమిటీ పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో పెరుక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు కందుల సంధ్యారాణి, బండి చంద్రమౌళి, బోడకుంట చొక్కయ్య, అచ్చ వేణు, లగిశెట్టి చంద్రమౌళి, కోట రాజు,ముద్దాసాని తిరుపతి,దుండే మల్లేశం, కనుగంటి శ్రీనివాస్, మీస శ్రీనివాస్, మద్ది కుమార్, పెట్టేం రాములు, ఆకుల సత్యనారాయణ, మీస వికాస్, నరేందర్, బేర ఈశ్వరయ్య మరియు అనేక మంది కుల బంధువులు పాల్గొన్నారు.



## బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే)' నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు

- శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకే వాహనతనిఖీలు : గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనియా సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్ 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ, సిబ్బంది తి ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి, ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. ప్రదేశంలోని ప్రధాన జంక్షన్‌లు, కాలనీలు, మసీదులు, ముఖ్య మైన ప్రాంతాలు చుట్టుపక్కల కఠిన నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది అని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ తెలిపారు. ఈ వాహన తనిఖీ లలో ఎస్ ఐ లు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ అభ్యర్థిగా అర్చన కృష్ణ పటేల్ నామినేషన్ దాఖలు



మద్నూర్ / డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ పార్టీ అభ్యర్థిగా అర్చన కృష్ణ పటేల్ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం రోజున బీజేపీ పార్టీ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యుడు బిబి పటేల్, బీజేపీ పార్టీ సీనియర్ యువ ఆశ కిరణం ప్రసన్నజిత్ కాలే ర్యాలీలో పాల్గొని నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ గ్రామస్థులు విద్యా వంతురాలైన బీజేపీ పార్టీ ప్యానల్ అభ్యర్థిని అర్చన కృష్ణ పటేల్ కు అవకాశం అందరి యొక్క ఆశీర్వాదం కల్పించి సర్పంచ్ గా గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సునీత హన్మాండ్లు చౌలవార్



మద్నూర్ /డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కోసం స్వతంత్ర అభ్యర్థిగా సునీత హన్మాండ్లు చౌలవార్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని రమేష్ వాటనల్ వార్ తెలిపారు. శుక్రవారం రోజున స్వతంత్ర అభ్యర్థిగా వారి ఇంటి నుండి అభిమానుల ఆధ్వర్యంలో నామినేషన్ సర్పంచ్ కొరకు వేయడం జరిగింది. మద్నూర్ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు మాట్లాడుతూ మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం స్వతంత్ర అభ్యర్థిగా అన్ని వర్గాల వారి ఆశీర్వాదం తో ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఓట్ల రూపంలో ఆశీర్వదించి మేజర్ గ్రామ పంచాయతిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం అనీ తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా మురికి కాలువలు, పరిశుభ్రత, విద్యా, వైద్యం, యువత భవిష్యత్తుకు సరైన మార్గాలు కల్పించి వారి భవిష్యత్తు కు పునాది వేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ర్యాలీ లో భారీ సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శ్రీ అయ్యప్ప స్వామి దివ్య పదునెట్టుంబడి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా మహా పడిపూజ ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాల ఆపరేటర్‌గా అవకాశం





- సింగరేణి చరిత్రలో తొలిసారి ం సీఎండీ ఎన్. బలరామ్ చొరవ

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా కార్మికులకు కూడా అవకాశాలు కల్పించాలని సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ రూపొందించిన ఆలోచన మేరకు సింగరేణి యాజమాన్యం తొలి అడుగు వేసింది. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్‌గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేయడానికి అవకాశం కల్పిస్తూ ఇటీవలే దరఖాస్తులకు ప్రకటన విడుదల



చేసింది. మొత్తం 43 మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేయగా, 35 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం (సీపీపీ) ఏ. మనోహర్, జీఎం (పర్సనల్-ఐఆర్ %డ% పిఎం) శ్రీమతి కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) పి. ఎలిషా, సీఎంఓ శ్రీ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్ఆర్‌డి) శ్రీ ఆర్. విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జా రవి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసింది.

ఎంపిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహిళలు పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా పనిచేయగలరనే ఉద్దేశంతో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై మహిళలను ఆపరేటర్లుగా ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఇది మహిళా కార్మికులకు ఒక గొప్ప అవకాశం కావడంతో ఎంపికైన వారు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు పూర్తయ్యాయి. ఎంపికైన మహిళా అభ్యర్థులు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్‌లో హెవీ గూడ్స్ వెహికల్ / హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ పొందనున్నారు. శిక్షణ పూర్తయ్యాక ఖాళీల లభ్యతను బట్టి వారికి ఎంపైన్‌మెంట్ %జ్కూ. ౫జూవతీఖ్శీతీ ౯తీఖుఅవవ - జ్ఞవస్త్రశీతీఎ%-5 పోస్టింగ్ ఇవ్వబడుతుంది. ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై మహిళలకు ఆపరేటర్ అవకాశాలు కల్పించడం సింగరేణి చరిత్రలో తొలిసారి జరుగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధికి కూడా ఉపయోగించుకోవాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న ఊకే పుష్పలత


- బిఆర్ఎస్ సిపిఎం జిడిపి కూటమి. 15వ వార్డు అభ్యర్థి..
- గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన..
- రాజకీయ వారసత్వం ఆమె గెలుపుకు బలం.



భద్రాద్రి కొత్తగూడెం ?/భద్రాచలం/ డిసెంబర్ 5 /అక్షరం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో భద్రాచలం 15వ వార్డులో బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి అభ్యర్థి ఊకే పుష్పలత ప్రజల మద్దతుతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం, ప్రజలతో ఉన్న మంచి సంబంధాలు ఆమె గెలుపుకు ప్రధాన బలంగా మారాయి. పుష్పలత కుటుంబానికి రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం ఉంది. ముఖ్యంగా, ఆమె అత్త ఊకే శాంతమ్మ గతంలో భద్రాచలం ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షురాలు) గా ఐదేళ్ల పాటు సమర్థవంతంగా సేవలు అందించారు. శాంతమ్మ ఆ పదవిలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలు ఇప్పుడు వారి వారసురాలికి కలిసి వచ్చే అంశాలు .కుటుంబ రాజకీయ అనుభవం, ప్రజా సేవలో ఉన్న నిబద్ధత కారణంగా ఊకే పుష్పలతకు 15వ వార్డు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఊకె శాంతమ్మ రాజకీయ వారసురాలు గా స్థానికులు ఆమెను తమ ప్రతినిధిగా ఎన్నుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ మా అత్త ఎంపీపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి చాలా అభివృద్ధి చేశారు. ఇప్పుడు వారి ఆశయాలను కొనసాగిస్తూ, 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తానన్నారు .ప్రచారంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, సిపిఎం నాయకులు గడ్డం స్వామి, జిడిపి అధినేత గుండు శరత్ వార్డు మెంబర్లు ఆమెతో పాటుగా 15వ వార్డు ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి మద్దతుతో ఊకే పుష్పలత ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీదారుగా నిలిచారు.



## ఉష సంతోష్ మేస్త్రీ నామినేషన్ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట కాంతారావు



మద్నూర్ / డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

మద్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఉష సంతోష్ మేస్త్రీ గారు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంతోష్ మేస్త్రీ ఇంటి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్నూర్ గ్రామ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మద్నూర్ జనమంతా ఉష సంతోష్ మేస్త్రీ గారికి మద్దతుగా కదిలి వచ్చింది. నామినేషన్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. ఉష సంతోష్ మేస్త్రీ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మద్నూర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సౌమ్యులు, అందరితో కలిసిపోయే ఉష సంతోష్ మేస్త్రీ గారు సేవాభావంతో మద్నూర్ గ్రామ అభివృద్ధికై ముందుకు వచ్చారని అన్నారు. ఉష సంతోష్ మేస్త్రీ గారిని ఆశీర్వదిస్తే మద్నూర్ ను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతారని.. వారికి ఎల్లప్పుడూ సహకరిస్తూ గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి అవగాహన కల్పించాలని సూచించారు.

## అశోక్ పటేల్ ని గెల్పించి గ్రామాన్ని అభివృద్ధి పర్చుకోండి ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది. శుక్రవారం రోజున విట్టల్ గురూజీ, సురేష్ జూబ్రే ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో చేరడం జరిగింది. నామినేషన్ ర్యాలీ లో ఎమ్మెల్యే కాంతారావు రాష్ట్ర యువ నాయకుడు సాయి పటేల్ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రం వరకు గ్రామస్థులతో కలిసి వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ కు భారీ మెజారిటీతో గెల్పించి మీ మెనూర్ గ్రామం ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుకోవాలని కోరారు. మెనూర్ గ్రామ అభివృద్ధి కోసం 50 లక్షల నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు పనులు పూర్తి చేసిన విషయాన్నీ తెలిపారు. గ్రామానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూసైటీ కాలనీ లో వందలాది ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. బి. ఆర్. ఎస్. 9 ఏళ్ళ పాలనలో పేదలకు ఒక డబుల్ బెడరూమ్ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో ఇప్పుడు 34 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేద బడుగు బలహీన వర్గాల వారికి యొక్క ఇంటి కళను కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు కావడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెల్పించి గ్రామ అభివృద్ధి లో అందరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఇతర పార్టీ నాయకులకు ఓట్లు వేస్తె మీ గ్రామం అభివృద్ధి కాదని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తిర్చుకునే అవకాశం గ్రామ ప్రజలపైన ఉన్నదని తెలిపారు. అశోక్ పటేల్ మంచి స్వభావం కలిగిన యువ నాయకుడని తెలిపారు. కావున అతనికి అత్యధిక ఓట్ల ఆశీర్వాదం తో అతని గెలుపులో మీరందరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్ తో పాటు అయన ప్యానల్ వార్డు మెంబర్లు నామినేషన్ దాఖాలు చేశారు. ఈ ర్యాలీలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో

# క్లోరిన్ గ్యాస్ లీక్ పరిస్థితిపై భారీ మాక్ డ్రిల్





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో క్లోరిన్ గ్యాస్ లీక్ జరిగింది అని భావించి, శుక్రవారం మధ్యాహ్నం భారీ స్థాయిలో మల్టీ ఏజెన్సీలు కలిసి మాక్ డ్రిల్ నిర్వహించాయి. మధ్యాహ్నం 1.20 నుంచి 2.20 గంటల వరకు జరిగిన ఈ మాకు లో ఎమర్జెన్సీ సమయంలో ఏ శాఖ ఎలా స్పందించాలి, ఎలా కోఆర్డినేట్ అవ్వాలి అనే అంశాలను పరిశీలించారు. ఈ డ్రిల్‌కు రామగుండం ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ నాయకత్వం వహించారు. అధికారులు రాజు, శాస్త్రి, జై కన్వర్ టీంలతో కలిసి పాల్గొన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ ముకేశ్ కుమార్ నేతృత్వం వహించారు. రాష్ట్ర పోలీస్, రిజర్వ్ పోలీస్, ఫైర్ సర్వీస్, బిడి డి ఎస్ టీమ్, అలాగే హాస్పిటల్ వైద్య సిబ్బంది కూడా ఈ మాక్ డ్రిల్‌లో చేరారు. మొత్తంగా 128 మంది సిబ్బంది పాల్గొన్నారు. ప్రధాన కంట్రోల్ రూమ్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్ సమాచారాన్ని పంపిన వెంటనే సిఐఎస్ఎఫ్ ఫోర్స్ అక్కడికి చేరుకుని ఏరియాను కార్డన్ చేసి భద్రత చర్యలు ప్రారంభించింది. వెంటనే రాష్ట్ర ఫైర్ సర్వీస్ కూడా చేరి సహకరించింది. తరువాత ఎన్డిఆర్ ఎఫ్ వచ్చి ప్రజలను సేఫ్ ఏరియాకు తరలించడం, గ్యాస్‌ను న్యూట్రలైజ్ చేసే చర్యలు వంటి కీలక పనులు చక్కగా నిర్వహించింది. చివరగా టీమ్ %ఎ%9 యూనిట్‌తో కలిసి ప్రదేశాన్ని పూర్తిగా చెక్ చేసి ఎలాంటి ఎక్స్ప్లోసివ్‌లు లేవని నిర్ధారించింది.

అన్ని టీమ్‌లు మంచి కోఆర్డినేషన్, టైమ్‌కు తగ్గట్టుగా స్పందించడం, బాధ్యతాయుతంగా పనిచేయడం వల్ల మొత్తం డ్రిల్ సాఫీగా సాగింది. పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలను ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉన్నాయన్న సందేశం ఈ వ్యాయామం ఇచ్చింది.

డ్రిల్ పూర్తయ్యాక సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ డీబ్రీఫింగ్ చేసి అన్ని టీమ్‌లను అభినందించారు. ఇలాంటి డ్రిల్లులు టీమ్ వర్క్, కమ్యూనికేషన్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సామర్థ్యాలను ఇంకా పెంచుతాయని ఆయన చెప్పారు. రసాయన విషతుల్య వాయువుల ప్రమాదం జరిగినప్పుడు ఎవరు ఎలా స్పందించాలో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ ఎంతో ఉపయోగకరమని అరవింద్ కుమార్ అన్నారు.





## బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు



మద్నూర్ / డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొరకు బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఈశ్వరమ్మ శ్రీహరి పటేల్ రౌత్వార్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని అయన కుమారుడు కృష్ణ పటేల్ రౌత్వార్ తెలిపారు. వారి ఇంటి నుండి బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు, అభిమానులు కండువాలు వేసుకొని భారీ సంఖ్యలో ర్యాలీ గుండా నామినేషన్ కేంద్రానికి చేరడం జరిగింది. నామినేషన్ ర్యాలీలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, మాజీ సర్పంచ్ ధరస్వార్ సురేష్, సూసైటీ మాజీ చైర్మన్ పాకాల్వార్ విజయ్ ర్యాలీలో పాల్గొని ప్రజలకు ఆశీర్వాదలు అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈశ్వరమ్మ కు ఆశీర్వాదలు అందించాలని కోరారు. 9 ఏళ్ళ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పించి వారికి అనేక సంక్షేమల ద్వారా లబ్ధిచేకూర్చడం జరిగిందని తెలిపారు. రైతన్నలకు కూడా పెద్ద పీఠ వేసి రైతులకు రా రాజులూ చేసిన విషయాన్నీ తెలియజేశారు. కావున అందరు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు ద్వారా ఆశీర్వాదలు అందించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి ఈశ్వరమ్మ కొడుకు కృష్ణ పటేల్ రౌత్వార్ మాట్లాడుతూ మద్నూర్ గ్రామస్థులు గ్రామ అభివృద్ధి కోసం ఈశ్వరమ్మ కు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పార్టీ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్, ప్రధాన కార్యదర్శి గోవింద్, మద్నూర్ మాజీ సర్పంచ్ ధరస్వార్ సురేష్, సూసైటీ మాజీ చైర్మన్ పాకాల్వార్ విజయ్ కుమార్, సీనియర్ నాయకుడు కంచినవార్ హన్మాండ్లు, మైనారిటీ నాయకుడు సుల్తాన్, రవి, సుధీర్ వాగ్మారె, వార్డు మెంబర్లు, బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ సుగుణారావుకు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 05/ అక్షరం న్యూస్: ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు

అంతర్జాతీయ వాలంటీర్స్ డే వేడుకలుఅంతర్జాతీయ వాలంటీర్స్ డేని పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎ.వి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ జి. సుగుణారావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఏటిఇసి, ఎఎఎఒ, ఐక్య తల్లిదండ్రుల సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. సన్మానించిన వారిలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాని, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా , ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సుగుణారావు చేస్తున్న వైద్యసేవలను నిర్వాహకులు కొనియాడారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609